శ్రీరస్తు.

# కొప్పులింగేశ్వరశతకము

ఇది

గోదావరీతీరంబున పల్వలపురంబునందుండు

కూచిమంచి సోమసుందరునిచే

రచియింపఁబడి

తత్పుత్రులు సాంబశివరావు...

ప్రకటింపఁబడియె.

6 - OCT 19..

రెండవకూర్పు 500 ప్ర...

రామచంద్రపురం,

కృత్తివెంటి వేంకట కృష్ణారావు పంతులుగారి

విద్యావినోదినీముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె

కాపీరైట్ రిజిష్టర్డు 1923 వెల 2 అణాలు.

శ్రీరస్తు

శ్రీసదాశివపరబ్రహ్మణేనమః

# కొప్పులింగేశ్వరశతకము

6 - OCT 1923

శా॥ శ్రీనీహారవసుంధరాధరకుమారీసంగతార్ధాంగ
త్యానందామృతదానచంగకరుణాభ్యంచన్నిజాపాంగభ
క్తానీకప్రియసంగభవ్యశివయోగైశ్వర్యసింహాసనా
సీనాత్మాంబుజభృంగపల్వలపురీశ్రీకొప్పులింగేశ్వరా 1

మ॥ మరుకేళిన్మనువేశ్యకిచ్చిన భవన్మాల్యంబె పూజారిదా
సరగన్ భూపతికివ్వనంతఁ గచశిరోజంబున్న చర్చింపఁగాఁ
బరఁగన్వాఁడదిస్వామిదేయనివచింపన్ వానిరక్షింపనీ
శిరమందప్పుడుకొప్పుదాల్చితటయో శ్రీ 2

మ॥ నతమందారనుతప్రచార నిగమాంతస్వైరసంచార భ
వ్యతరాకార విపద్విదార బుధలోకాధార దివ్యప్రభాం
కితకోటీరతమోవిదూర ఫణిరాట్కేయూర దుర్వారదు
ష్కృతసంహార సుధీర పల్వలపురీ శ్రీ . 3

మ॥ తపనీయాచలచాప సంయమిహృదంతర్గేహచిద్దీప భ
క్తపరాధీనదయాకలాప పరతత్వవ్యక్త నిక్షేప ని
త్యపరానందమయస్వరూప చితిభస్మాలేప నిర్లేప నీ
కృపనామీఁదనుజూపవేళయిదిరా శ్రీ 4

మ॥ నిఖిలాఘౌఘవినాశ లోకచయనిర్నిద్రస్వనిర్దేశకృ
ద్విముఖముఖ్యాదృతసత్ప్రకాశ త్రిజగన్మోహైకధిరాజ్యేశ చి
త్సుఖసంధాయివిశదప్రకాశ రజతక్ష్మాధ్రధరాంచన్మహా
శిఖరోదారనివేశ పల్వలపురీశ్రీ 5

మ॥ జగదత్యంతబుధాభివాద్యభవరుగ్జాలాపహృద్వైద్యస
న్నిగమాంతప్రతిపాద్య సత్యఘనమానవ్యాంతసంవేద్య భూ
రిగుణాభిభవహృద్యసర్వసుమనోబృందాద్యనానామహ
ర్షిగణధ్యేయపదారవిందచరితా శ్రీ 6

మ॥ అసమశ్రీసుకుమారమారహరణోద్యత్ఫాలదృక్సార సా
రసగర్భేష్టవిహార హారవిభవారిఖ్యాతకీర్తి విస్తార తా
పసపుంజస్తుతవార వారణవపుఃక్రవ్యాదభీతామరా
ద్రిసముద్ధారవిచార చారణనుతా శ్రీ 7

మ॥ నతభక్తావనశీలనిత్యపరమానందామృతావాల సం
చితబృందారకజాల భూరుపనిషద్బృందాటవీఖేల సం
తతనిర్వ్యాజకృపావిశాలత్రిజగద్రక్షాసమాలోల వి
స్తృతవిశ్వభ్రమమూల పల్వలపురీశ్రీ 8

మ। సకలామర్త్యగణప్రకాండ దివిషచ్ఛైలేంద్రకోదండ పా
తకసంఘాతవిఖండ మానిజనహృత్కంజాతమార్తాండ పూ
జకవర్గాభయదానశౌండ కరుణాసంరక్షితాజాండ హా
రికశాంచద్గుణకాండ పల్వలపురీ శ్రీ 9

మ॥ అరమేనన్ జవరాలు పెన్జెడలలోనవ్వేలుపుంజాలు వ
ల్వరహిన్ బెబ్బులితోలు చందురునిసవ్వం జాలుమైడాలు చే
న రుదౌముమ్మొనవాలు వెండిమలచెల్వాప్రోలుగ్రాలంగబల్
సిరిమీరన్ జగమేలు మేటిదొరవో శ్రీ 10

మ॥ సవిమాధిన్ నిగమాంతవాక్తతిబుధేంసస్త్వంపరంబ్రహ్మయం
చునుదారోక్తుల నిన్ బరాత్పరునిగా సువ్యక్తతం దెల్పుచున్
వినుతుల్ సేయుచుగాదె నీకునెపుడున్ విశ్వేశయింకెందుఁజూ
చిన నీకన్ననుదైవతంబుగలదా శ్రీ 11

మ॥ కలవారల్ రసపాకసౌష్ఠవములంకారాళిఁజెల్వొందనిం
తలుగాఁబంధుగసేయశక్తికొలదిన్ దాఁబేదయున్ జేయున
ట్లలబ్రహ్మాదులుమున్నొనర్చినత్వదీయస్తోత్రముల్ పెక్కుభా
సిలుచుండన్నినునేనుతించుటలునో శ్రీ 12

మ॥ అవితర్క్యాఖిలమూల తావకవపుర్వ్యజ్ఞాంగధాత్రీరు
హోద్భవపద్మప్రభవాండభాండఫలసంతత్యంతరాకీర్ణరం
ధ్రవిలోలన్మశకంబులాహరిహయబ్రహ్మాదులెన్నంగవా
రివిభూతుల్ భవదాశ్రితుల్ దలఁతురే శ్రీ 13

మ॥ తళుకున్ బంగరుమేల్ జరీజిగిబుటేదారీవలెన్మించువ
న్నెలఁజెన్నైపులితోలు శాలుగహాయల్ నిండారమైగప్పియ
న్నెలకూనన్ సిగఁబువ్వుగానునిచియెంతేకీవినోదప్పరునీ
చెలువెన్నన్ వెయినోళ్లుచాలవపురాశ్రీ 14

మ॥ అమలప్రౌఢిమసత్త్వలోకములమోహభ్రాంతినొందించిసం
తతముందిప్పెడునామహాప్రకృతియుద్యన్మోహసంసక్తి సం
యుతయైయుండెనునీదుకౌఁగిటన హాహారిప్రభాశ్రీసమం
చితబాలేందుకళాకలాపరుచిరాశ్రీ 15

మ॥ త్రైలోక్యప్రకటాధిపత్యముసుధాంధస్స్వామికిన్ భూరినా
నాలోకైకవిభుత్వమచ్యుతునకు న్వాగ్భర్తకే తజ్జగ
ల్లీలాకల్పనశక్తి యిచ్చితివి బల్విఖ్యాతినీవంటిజే
జేలేలోకమునందునైనఁగలరాశ్రీ 16

శా॥ భాణుండెంతయుభక్తినిన్ను వినుతింపన్మెచ్చివానింటసం
త్రాణాసక్తినిగాపుకాచితట యేదైవంబులిబ్భంగిన
క్షీణోదారతభక్తవాంఛితములన్ జెల్లింతురీవిష్టప
శ్రేణిఁ జూచిననీవెకాకయితరుల్ శ్రీకొప్పలింగేశ్వరా 17

మ॥ మదముప్పొంగ గజాసురుండు సురలన్మర్దింపఁగా వానినీ
పదమేదక్కని మ్రొక్క వేడ ననుకంపారూఢిచేవానికిం
పొదవన్నభయంబొసంగి కరిదైత్యుంద్రుంచిభవ్యస్థితిన్
త్రిదశానీకముఁగాచితీవటభళీ శ్రీ 18

మ॥ పశుసంఘంబులమమ్మునోపశుపతీ పాలింపవేయంచువి
ష్ణుశతానందముఖామరుల్ త్రిపురరక్షోభీతినిన్వేడనా
క్కశరంబేసిపురాళిద్రుంచిజగముల్ గాపాడితౌరాభవా
దృశకారుణ్యపరాయణుల్ గలరెయోశ్రీ 19

మ॥ నరసింహాకృతిశౌరివిష్టపములన్నారింప భీతాత్ములై
సురలెల్లన్నినుఁజేరివేడఁగరుణాస్ఫూర్తిన్ప్రసన్నీవటన్
శరభాకారముఁబూనితద్భయదతేజంబెల్లఁజల్లార్చిచ
చ్చెరలోకంబులుగాచితీవరదమన్ శ్రీ 20

మ॥ అనురక్తిన్ శివరాత్రివేళనొకకామాంధుండు వేశ్యాంగనా
ఘనకేళీరతినుండియాచెలికుచాగ్రంబందునీకర్పితం
బనిపువ్వొక్కటొసంగమెచ్చితటయాహావిశ్వమందెన్నిచూ
చినలేరెందునునిట్టిభక్తసులభుల్ శ్రీ 21

మ॥ పరమాపాత్రికృతదివ్యమంగళభవద్భవ్యాంగసౌందర్యప
స్ఫురణంబాపురుషోత్తమాదులకుదామోహావృతింజేయుచో
నరయంగానలదారుకావనమునీంద్రాజ్ఞానసల్ నిన్నుఁజూ
చిరుచిన్మోహనిమగ్నలౌటకరుదా శ్రీ 22

మ॥ వనజాక్షుండువరాహరూపధరుఁడై త్వద్దివ్యపాదాబ్జముల్
గనఁబాతాళముఁజొచ్చియందరసిడాఁగానంగలేకంతనీ
ఘనమహాత్మ్యమెఱుంగనేరికినశక్యంబౌనటంచున్నుతిం
చిసలోకైకవిభుత్వమీవొసఁగితౌ శ్రీ . 23

మ॥ ఘనతన్నీపదసేవసేయునలమార్కండేయుసాధింపరాఁ
గనియాకాలుసికాలఁదన్నితివివీఁకన్ గుండెయల్ వీలిపా
యనితద్భీతిననాతఁడెవ్వమునునీయంఘ్రిస్తుతుల్ సేయువా
రినిదూరంబునఁగాంచిమ్రొక్కితొలఁగుక శ్రీ 24

శా॥ స్వామీ కాముఁడు నీదు కంటఁబడి భస్మంబౌట చిత్రంబె నీ
నామంబొక్కటి యొక్కసారి యెవఁడైనన్ దాఁ జపింపంగఁ ద
త్కామక్రోధవిలోభమోహమదమాత్సర్యాది కాంతస్థిత
స్థేమారాతిచయంబు భస్మమగుచో శ్రీ 25

మ॥ ధననాథుం డగు రాజరాజు సఖుఁడై తారాద్రిసంస్థానమై
ఘనలోకేశసుభృత్యుఁడై యలరమాకాంతుండు ముఖ్యాప్తుఁ
డై కనకాహార్యము చాపమై దగు జగత్కల్యాణునిన్ జేరి కొ
ల్చిన భక్తావళిభాగ్యమెన్నఁ దరమా శ్రీ 26

శా॥ కాలోదగ్రమహోగ్రహేతికి మార్కండేయుఁ డాపన్నుఁడై
హాళిన్ నీశరణంబుఁ జొచ్చిన నుదీర్ఘాయుష్యసంపన్నుఁ గా
లీలన్ జేసితి వింక నెందు నితరుల్ నీవంటి శశ్వత్కృపా
శీలుల్ లేరు జగత్త్రయిన్ వెదకినన్ శ్రీ 27

మ॥ సురలా హాలహలానలోద్ధతశిఖాస్తోమార్భటిన్ స్రుక్కి నీ
శరణంబొందిన వారిపైఁ గరుణ మించన్ దద్విషంబానవో
నురుగర్భక్షితలోకముల్ చనునటంచూహించి కంఠంబునన్
స్థిరతిన్ సల్పిన బల్దయాంబునిధివో శ్రీ 28

శా॥ దోషంబెన్నక నెత్తిఁ బెట్టుకొనవే దోషాకరుం బట్టి సం
తోషంబొప్పఁగ లింగధారియని యెందున్ నీపరిభావంబునా
భాషాధీశ్వరకైటభాంతకజగత్పాలామరాచార్యవా
క్పుష్పాహీంద్రులకైన నెన్నఁ దరమా శ్రీ 29

మ॥ శ్రుతిసందోహము నీప్రభావలవముల్ సూచింపఁగాలేక శా
శ్వతవాక్యార్థ సమస్తగోచరపరబ్రహ్మంబవీవంచు నా
స్తికయుక్తింగని మాటమాటికిని మస్తిరుద్ధి యంచున్నమ
స్కృతులెల్లప్పుడు నీకొనర్చును గదా శ్రీ 30

శా॥ నీవాత్సల్యనిరూఢికిన్ విజయుఁడున్ నీపాదపద్మైకసం
సేవోత్కృష్టతకెన్నఁ జక్రియు సురజ్యేష్ఠుండు నీశక్తికిన్
నీవిద్యాప్రదరూఢికిన్ శ్రుతులు నెంతే సాక్షులై యుండ నిన్
సేవింపన్ గౌరవాక్యుఁడైన గలఁడా శ్రీ 31

శా॥ ధాత్రిన్ గొన్ని కొఁకబిల్వపత్రములు సముద్యద్భక్తి నర్పించినన్
సుత్రామాదుల కందరాని పదవుల్ శోభిల్లగానిచ్చి స
న్మైత్రిన్ వానికి మోక్షమిచ్చెదట నీమాహాత్మ్యమే మందు బల్
చిత్రంబుల్ భవదీయదివ్యచరితల్ శ్రీ 32

మ॥ ఇతరుల్ దైవములెందరెందరిఁక వేదోక్తంగ నింతైన నా
మతియే మోభవదన్యదైవతములన్ స్మరింపఁగాఁ బూనద
ప్రతిమాంచజ్జగదేకపావనహరిబ్రహ్మేంద్రముఖ్యామరా
ర్చితపాదాంబుజ నిన్నుఁ బాసి యెవ్వనిన్ శ్రీ 33

మ॥ శతమన్యుండు భవత్ప్రణామరుచిఁ బూజానారమాచక్రి వా
క్స్తుతి నీస్తోత్రమహానుభావము నెఱుంగన్నేర్తురే గాని యుం
కితరుల్ నేర్తురె నీగుణానుభవమెంతే సేయ లీలావిని
ర్మితవంకేజభవాండభాండనికరా శ్రీ 34

మ॥ వసుధన్ బిల్వదళంబు నీకు నొక టవ్వంబై చనర్పింపనిం
[illegible] గ్రాక్షస్వర్గ స్వర్గ భవములీవిఁ జూతువో యంచు ధీ
వసహస్రాక్ష చతుర్ముఖాదివిబుధుల్ దీప్తాని మేఘైకదృ
ష్టిం బదా చూచుచు వారలైరఁ మిషుల్ శ్రీ 35

మ॥ హారిదా నెంతయు నంతరూఢ మహితుండైనన్ భవద్దివ్యస
చ్చరితల్ వర్ణన సేయఁ జాలఁడఁట యస్మాదృగ్జడ ప్రాణికిన్
దరి మానిన్ బొగడంగ నింతయు యిఁక నాక్షాత్మ సాకేత సు
స్థిర కల్యాణగుణాభిరామచరితా శ్రీ 36

మ॥ నిజ నేత్రోంగతి నేవరుండ మరనిన్ సేవించు నాతండె దా
నిజయుం డెందును నేతి దర్థమునకున్ వ్యర్థ్యెలనా సవ్యసా
చిజ శేషంనకి నాకు యింక నొరుల్ నర్చింపఁగా నేలయో
త్రిజగద్వంద్యపదారవిందయుగళా శ్రీ 37

శా॥ సాక్షాన్మోక్షఫలప్రదాత వ్రమ హేశా నుండవైనట్టి ని
న్నాక్షేపించిన నెంతదక్షుఁడయినన్ హానిస్వసం జెందు ప్ర
త్యక్షం బేకద యన్న దక్షుఁడు త్వదీయావజ్ఞ గావించి తా
శిక్షం జెందుట సర్వలోకమునకున్ శ్రీ 38

మ॥ సతి సూనీ సతియే సుమారుఁ డను నెంచన్నీకు మారుండె యు
న్నతదిగ్వ్యాంబరముల్ దిగంబరమె నానాలోకసర్గాదివి
స్ఫురితల్ భవదీయలీల లెకడున్ మూర్ఖంబులై సార్థక
స్థితి నొప్పారును గాక యొండు డగు నా శ్రీ 39

శా॥ స్వామీనీనిజభక్తకోటికి మహైశ్వర్యంబులెల్లిచ్చియున్
నీవైఁజూడదిగంబరుండవనిక నెంతేనిఁ జీరయున్ లేదని
సామర్థ్యంబది యెట్టిదో శ్రితులకున్ సర్వేప్సితశ్రీనిధీ
నీమోదారతనెచ్చదందురుబుధుల్ శ్రీ 40

మ॥ ఒకటౌబిల్వదళంబుశుద్ధమగునైయొండొక్కపుష్పంబుగా
యకపూజార్హములసంఖ్యమైయొకఫలంబా శ్రేష్ఠనానాఫల
పరికరంబైయొకయింతతోయమెలమిన్ బంగారుమైనన్నివా
సికినేర్పున్నమభక్తినీకొసఁగినన్ శ్రీ 41

శా॥ నీభార్యామణిసర్వమంగళభవన్మిత్రుండుదా శ్రీదుఁడున్
నీభవ్యాశ్వముభద్రమున్దలఁపనెంతేనీస్వధర్మంబులో
కాభీష్టార్థములెల్లనిచ్చువరకళ్యాణస్వరూపంబికే
రీభాగ్యోన్నతినెన్ననీసరిదొరల్ శ్రీకొప్పలిం 42

మ॥ క్షితికన్యాపతియంతవాఁడునునినున్ సేవించియేకానితా
శతసంఖ్యామితయోజనాబ్ధిగడవన్ శక్తుండు గాఁడయ్యెనిం
కితరుర్నేర్తురెనిన్ భజింపకయపారేచ్ఛాంతరంగానివా
రితసంసారపయోధిదాటుటకునో శ్రీ 43

శా॥ నీకైమ్రొక్కులొనర్చునట్టిశిరమెంతేయుత్తమాంగాఖ్యకా
నీకీర్తిస్తుతిసేయుజిహ్వయుసువర్ణింపన్రసజ్ఞాఖ్యకా
నీకళ్యాణకథాప్తినుండుచెవులున్నిక్కంబుశ్రోత్రాఖ్యకా
శ్రీకంఠాయటుగానివెల్లదగునా శ్రీ 44

మ॥ తనియన్ వాహనమై మృదంగధరుఁడై తాబాణమై నేస్తుఁడై
తన రారన్ ప్రియభార్యయై మఱఁదియై తత్పూజకుండై సదా
నిను సేవింపుచు నేకదృష్టి మిగులన్ నిన్ జేర్చి నిన్నర్థిఁ గొ
ల్చిన వైకుంఠుఁడె పూజ్యుఁ డీజగములన్ శ్రీ 45

మ॥ భవదీయాంఘ్రిసరోరుహద్వితయసేవాధుర్యుఁడై నట్టిసా
రవిశేషజ్ఞుని పాదపంకజరజఃప్రవ్యాప్తిచేఁ బూతమా
భువిలోనం జరియించు కీటచయము న్స్తోత్రాప్తినుండంగనో
శివ నీభక్తులు ముక్తులౌట కరుదా శ్రీ 46

మ॥ అకటా నీవు వరంబులిచ్చు తరినిం తైనన్ విచారింపవిం
చుక పుణ్యాత్ముఁడు వీఁడు వీఁడు ఖలుఁడంచున్ వారలెల్లైపని
న్నేకమార్గి భజించి వేడిన ను నీవుద్యత్కృపన్ వారికో
రికలీడేర్చుట నీస్వభావముగదా శ్రీ 47

మ॥ శివ నీవేకద విశ్వమంతయును జర్బింపంగ వెయ్యేలనీ
భువి యున్తోయములగ్ని వాయువు నభంబున్ సూర్యచంద్రా
త్మలుగా భవదీయాకృతులై చెలంగ మహిమన్ భాసిల్లునా
యష్టమూర్తి వినీకనన్యము లేశమైనఁ గలదా శ్రీ 48

మ॥ అలదుర్వాసునిఁ గొప్పసేయక సహస్రాక్షుండు త్రైలోక్యని
స్తులసామ్రాజ్యరమావిభూతిఁ బాలఁగెం దూర్ణంబె గానన్ ధరా
స్థలి నెవ్వాఁడు త్వదీయభక్తులఁ దిరస్కారంబు గావించి భా
సిలఁజాలున్ సిరిపోక జీవితముతో శ్రీ 49

శా॥ శుంభత్ప్రక్రియరాఘవాదులకు నెవ్వోచ్చెదాటం దానట్టియ
య్యంభోధిన్ దగనొక్కగ్రుక్కగొనెనాహా కుంభజన్ముండని
ర్దంభప్రౌఢిమలీలమీఱఁగ భవద్భక్తిప్రభావంబుల
ర్ధంభాషాపతికైన నెన్నవశమా శ్రీ 50

మ॥ హరినేత్రాబ్జముతోడ నీకొగి సహస్రాబ్జంబు లర్పించి తా
సరగన్ నీ సుదర్శనంబుఁ గొనుటాశ్చర్యంబె నాద్యేలహృ
త్సరసీజంబొక కేత్త్వదర్పితమునొందఁజేయువాఁడెల్లఁజె
చ్చెరనీదివ్యసుదర్శనంబుగనుచో శ్రీ 51

శా॥ రంగన్మేలితనంపుహమ్మలుమణీరాజత్ఫణాంచత్ఫణుల్
రంగన్మౌళితలస్రజంబు సుమనోరమ్యాపగారత్నమెం
చంగానంగవిలేపనంబ తనుభాస్వద్భూతి యైయొప్పనీ
శృంగారంబు మహాద్భుతంబుగదరా శ్రీ 52

మ॥ చిరకాలంబు భజింపకున్న వరముల్చేకూర్ప రేవేల్పులుల్క
గరిమన్నీకొకసారి మ్రొక్కిన నుదాత్కాలంబునందే సిరుల్
దొరయన్ గోరికలెల్ల నిత్తువఁట యెందున్ లేరయుష్మాదృశా
చిరసంబాధదయాప్రసన్నహృదయుల్ శ్రీకొప్పలింగేశ్వరా

మ॥ భవదారాధనకున్ ఫలంబనుచు నాబ్రహ్మేంద్రలోకాదివై
భవముల్నీవొగినిచ్చెదేమొ యవినీపాదార్చకుల్మెత్తురే
శివ నీ శాశ్వతయోగసౌఖ్యజలరాశిన్ బిందువుల్చూడవా
రి విభుత్వంబుల, వేలమాఱుననుచున్ శ్రీ 54

మ॥ అమరంగానొక్కసారె తజ్జపము సేయన్ బ్రహ్మహత్యాదిఘో
రమహాఘంబులు వీగిపారు సకలాగ్రశ్రేణి చేకూరును
త్తమనిర్వాణము చేరు నెంతయు భవత్సంచారు శ్రీమంత్రభూ
రిమహత్త్వంబు గణింపఁ బ్రహ్మతరమా శ్రీ 55

శా॥ కామక్రోధముఖాంతరంగరిపులన్ ఖండించు, నుద్యన్మహో
ద్దామాపత్తమముల్ హరించుఁ బరతత్త్వప్రభవాంచత్పరం
ధామావాప్తి ఘటించు, నెంతయు భవన్నామమ్ము సర్వోన్నత
క్షేమస్థాన మశేషలోకములకున్ శ్రీ 56

శా॥ పాపారణ్యదవానలంబ, ఖలసంపద్వల్లికా చైత్రము,
గ్రావత్పర్వతవజ్రమిష్టఫలకల్పాగంబు, సంసారసం
తాపచ్ఛేదసుధారసంబు, నిగమాంతాత్మనిధానంబు నీ
శ్రీపాదాంబుజభక్తి కన్నఁగలదా శ్రీ 57

శా॥ ముద్రాభ్యాసనిరూఢినొంది మునిరాణ్ముఖ్యుల్ సమాధిస్థితిన్
భద్రస్ఫూర్తి తదేకలక్ష్యపరతన్ భావింపనుద్భూతమై
హృద్రాజీవసుకర్ణికాంతరమునం దింపారు తేజంబు నీ
చిద్రూపంబని చెప్పుచుందురు బుధుల్ శ్రీ 58

శా॥ జారుండైన నచోరుఁడైన నదురాచారుండునైనన్ మహా
క్రూరుండైన నభక్తుఁడైన నొక్కపరి నీకున్ మ్రొక్కినన్ వారలా
సారోదారకృపాకటాక్షశుభవీక్షారూఢి నీదగ్గఱన్
జేరందీసి వరంబు లిచ్చెదుగదా శ్రీ 59

మ॥ ప్రకటింపన్ భవదగ్రసూనుఁడఖిలప్రత్యూహముల్ వాపుఁబా
యక నీగేహినిసర్వమంగళసుభవ్యప్రాప్తిఁగావించుఁ,దా
వకనామంబుఘటించుఁదాశివపదవ్యక్తిన్,నిన్నుఁగొల్చువా
రికిసర్వార్థములాత్మహస్తగతముల్ శ్రీకొప్పులింగేశ్వరా 60

శా॥ గేయంబెంతయు వాక్ప్రపంచమున లక్ష్మింసంగనీకీర్తి యే
ధ్యేయంబెన్నన శేషలోకములకున్ దేవేశనీమూర్తి యు
జ్జేయం బారయనీదుతత్వమొకటే,చింతింపసర్వాధిక
శ్రేయంబీశ్వరనీపదార్చనమెకా శ్రీ 61

శా॥ రుద్రారాధకులున్న తావులకుమీరున్ నేనుఁబోఁగూడదా
రుద్రాక్షాప్తియుభస్మధారణముగుర్తుల్ వారికంచుంగడున్
భద్రంబొప్పఁగనాత్మకింకరులకున్ బల్మాఱుకాలుండుని
ర్నిద్రప్రక్రియనాజ్ఞసేయునటయో శ్రీ 62

శా॥ ఆయుర్దాయమునందుబాల్యమున నస్వాధీన దేహేంద్రియ
వ్యాయామశ్రమ,యౌవనంబునదురంతాత్యంతకామార్తిరో
గాయాసవ్యథవృద్ధభావమున,నాహాయీహసేయుంగజీఁ
చీయీపుట్టునసౌఖ్యమింతగలదా శ్రీ 63

మ॥ క్షితినానావిధహీనయోనులనుగాసిన్ బుట్టుచుంజచ్చుచు
న్వెతలంబొందెడుప్రాణిలోకమునకున్నీపాదపద్మైకసం
స్మృతిదక్కన్మతియొండుత్రోవవలనన్జర్చింపనీఘోరసం
సృతివారాశి,దరింపశక్యమగునా శ్రీ 64

శా॥ నీపాదాంబుజభక్తి లేకమిగులన్ నిత్యంబునిస్వోదర
వ్యాపారంబులఁ బ్రొద్దుఁ బుచ్చుచు దురాశాయత్తులై యూరకే
తాపంబొందుచునున్నమాత్రమున నేతర్కింపనా మోక్షని
క్షేపం బబ్బునె పుణ్యహీనులకునో శ్రీ 65

మ॥ జనసంఘంబున కెల్లెడన్ సులభనిష్పన్నంబులౌ తుమ్మిపూ
లును దోయంబును భూతిబిల్వదళముల్ పాడంగ నీప్రీతికిన్
స్వనివాసంబులుగా ధరిత్రిన మరన్ సర్వార్థదంబై తన
ర్చిన నీపూజయొనర్పలేరు కుమతుల్ శ్రీ 66

మ॥ కనకంబే క్రియ తారుమారయినఁ దద్గాత్రత్వమున్ గుందుఁ జెం
దనిభంగిన్ బరమేశ నీమహిమసుబోధంబింతయుఁ లేకనై
ననసూయామతినైనఁ బాపగతినైనన్ వ్యత్యయస్ఫూర్తి గాం
చినఁ దద్రూషియొకింతయున్ దరగునా శ్రీ 67

శా॥ నీవేదాంతసుచర్చనొక్కట త్రియామున్నీచింతనొక్కప్పుడున్
నీవిజ్ఞాననిరూఢినొక్కడుగునన్నీపూజనొక్కజ్ఞనన్
గా విశ్వంభరఁ బ్రొద్దులిట్లనుపుచున్వర్తించువారే కదా
జీవన్ముక్తులనంగనొప్పు సుకృతుల్ శ్రీ 68

శా॥ యుక్తాచార్యనియుక్తపద్ధతిభవద్యోగక్రమాభ్యాసమా
సక్తిన్ జేయక సాధుభక్తజనతాసాంగత్యమున్ గానకే
భక్తిజ్ఞానవిరక్తిమార్గములనిన్ భావింపలేకూరకే
రిక్తాచారములందు ముక్తిగలదా శ్రీ 69

శా॥ ఒప్పన్నీపదభక్తిలేకతమచేనున్నంతలోకోంచెమో
గొప్పవేదలకియ్యనొల్లకకుయుక్తుల్ నేర్చివేదాంతఘం
జొప్పేకానకసర్వముం దెలియునంచున్ శుష్కవేదాంతముల్
చెప్పన్మోక్షముగల్గునాజనులకున్ శ్రీ 70

శా॥ గానంబేకదపెద్దయెల్లకళలన్ గౌరీశలోకంబులన్
దానంబేకదమేటిసద్గుణములన్ దర్శింపనీసత్పద
ధ్యానంబేకదలెస్ససర్వపురుషార్థశ్రేణిలోఁజూడల
క్ష్మీనాథార్చితపాదపంకజయుగా శ్రీ 71

శా॥ కాయక్లేశములన్సహించిమిగులన్ గాసిల్లిమాయావిధో
పాయవ్యాప్తులఁబొట్టకంచుసిరిగూర్పన్ జాతురే కానియ
య్యాయీదేహమునస్మరాదనుచుఁజొరూహించినీధ్యానమున్
జేయంజాలరిదేమిసామిమనుజుల్ శ్రీ 72

మ॥ ఘనతన్ బ్రహ్మశిరంబుఁద్రుంచితదియుక్తంబేకదాగాధలు
బ్ధునివిత్తాధిపుఁగాఁగదాతనుదరిద్రుంగాఁగనత్యంతరి
క్తునసేకాత్మజయుక్తుఁగాఁగననపత్యుంగాఁగసంపన్నుఁజే
సినయాబ్రహ్మకునట్లకావలెసుమీ శ్రీ 73

మ॥ ధనమున్నప్పుడెదానధర్మములచేతల్ దల్లిదంబ్రముల్ క్షితి
నత్రునునాఁడేతదభీష్టసంఘటన, సమ్యక్పాటవంబైనయా
వనమందేవరతీర్థయాత్రలు, నరత్వంబందెనీపూజఁజే
సినవాఁడేకదజాణయెందునరయన్ శ్రీ 74

మ॥ ధరసాఫల్యముగాంచు వర్షములచేత న్విద్యసాఫల్యమున్
బొరయున్ సద్వినయంబుచేఁ గనుడపంబున్ శాంతిసాఫల్యమున్
వరసుజ్ఞానముచేత మర్త్యజనిసాఫల్యంబుఁ బొందుబల్
సిరిసాఫల్యమునొందు దానగరిమన్ శ్రీ 75

మ॥ పరులన్ దప్పులుపట్టినంతటనె తాఁ బ్రాజ్ఞుండుగాఁ బోఁడు దు
బ్బరవేసంబులు దాల్చినంతటనె సద్భక్తుండుగాఁ బోఁడు వా
విరి దుర్వ్యక్తులు నేర్చినంతటనె తా విజ్ఞానిగాఁ బోఁడు ను
స్థిరమానాత్మనిరూఢిలేక జగతిన్ శ్రీ 76

మ॥ ధనమే దైవము లుబ్ధకోటికి, నితాంత స్త్రైణీసంగచిం
తనమే మోక్షము కాముకావళికి, నుద్యత్సాధుబాధాసమా
ర్జనమే ధర్మము దుష్టసంతతికి నైసర్గస్ఫూర్తినుండఁగ మిం
చిన సద్బోధ లిఁకేల వారలకిలన్ శ్రీ 77

మ॥ జననీముఖ్యులఁ దిట్టకున్న బహుపూజల్ చేసిన ట్లిద్ధస
జ్జనులన్ బాధలుసేయకున్న మిగులన్ సత్కారముల్ చేసిన
ట్లునిషిద్ధక్రియ లేవగించినను బల్పుణ్యవ్రతశ్రేణిఁ జే
సిన యట్లెన్నఁగవచ్చునీ చెనుకలిన్ శ్రీ 78

మ॥ పుడమిన్ గోడలికష్టమత్తయుఁ గరంబున్నామ దైనట్లె లే
వడియలుండుఁ గ్రియార్థి దైన్యముదొరల్ ప్రాణివ్యథన్ గాలుఁడున్
గమిజాలిన్ మృగబాధ వ్యాధుఁడును లెక్కం జేయరింతైననా
చెముగుందాతయి బేలచేసె జగతిన్ శ్రీ 79

మ॥ మతినెన్నన్ మహిలోన మానవులకున్ మర్యాదభంగంబు ను
న్నృతియున్ నిందయు నీచయాచ్ఞ యపకీర్తి ప్రాప్తి యున్ మానహీ
నత దైన్యంబును నొక్కచందములె యైనన్ హానిలోఁ జూడఁగా
మృతి యొక్కించుక మేలు మాననిధికిన్ శ్రీ 80

మ॥ పరులన్ మోసము సేయ నేర్చు నతఁడే ప్రజ్ఞాధికుం డెంతయున్
గరుణాశూన్యుఁడె గట్టివాఁ డకృతసత్కర్ముండె వేదాంతి ని
ర్భరదంభాన్వితుఁడే ప్రపూజ్యుఁడును గాఁ బాటిల్లె నివ్వేళ న
చ్చెరువౌరా కలికాలపున్మహిమ మో శ్రీ 81

మ॥ ఇలలో సంకరజాతివృద్ధి యగుఁ గీడింతేని యున్ లేక, వి
చ్చలుఁ బెంపౌ విషకంటకాగములు వర్షాంబింత లేకున్న నే
పలరున్ సేర్వక యున్నఁ జౌర్యముఖ కృత్యంబుల్, స్వతస్సిద్ధమై
చెలఁగున్ దుర్గుణకోటి మానవులకున్ శ్రీ 82

మ॥ పతితుల్లేరు మదన్యులెందును, గణింపన్ లేరు నీకన్నఁ ద
త్పతితత్రాణధురీణు లట్లగుట నొప్పన్ నీదు దాసుండనై
నతిగావించుట నాదు వంతు దయ నన్రక్షింప నీవంతు సం
స్మృతిదూరా పరమేశ్వరా శుభకరా శ్రీ 83

మ॥ నెపమెన్నన్ దగఁదంటి నిక్కముగ నేనీవాఁడ నమ్మంటి నే
నపరాధిన్ ననుఁ బ్రోవుమంటిఁ బరులన్ ప్రార్థింప లేనంటి నీ
కృపఁ జూపన్ దరి యిప్పుడంటిఁ గడు నిన్ గీర్తింపుచుంటిన్ సరి
స్వపరాధ్యాపణ నీదు చిత్తమిటుపై శ్రీ 84

మ॥ నియతిన్ జెప్పెదరూఢిగాఁగవినుమా నేఁజేయకున్నట్టిదు
ష్క్రియయొక్కింతయులేదుగానియటులైనన్నీపదాంభోరుహ
ద్వయిదిక్కంచునునమ్మినాఁడమఱినీదాసుండనన్నిప్పుడే
క్రియరక్షింతువొనీదుచిత్తముసుమీ శ్రీ 85

మ॥ సవిశేషవ్రతదానధర్మనియమస్నానాదిపుణ్యక్రియ
ల్లవముం జేయఁగలేదుపూనియొకవేళన్ స్వప్నమందైననే
నెవరిన్వేల్పులఁగొల్వలేదెపునునింకేలాబహూక్తుల్ సదా
శివనీవేగతియంచునమ్మితిసుమీ శ్రీ 86

శా॥ చిత్తైకాగ్రతఁజేసినీదుపదముం జింతింపఁగాఁనేరస
ద్వృత్తంబొప్పఁగదానధర్మగతులర్థిన్ జేయఁగానేరదు
ర్మత్తుండం ఖలుఁడన్ జడుండఁగడుదుర్మార్గుండదీనుండనీ
చిత్తంబేక్రియఁబ్రోతువోననుదయన్ శ్రీ 87

మ॥ అతిఘోరాఘములెల్లఁజేసియునులక్ష్యంబింతయున్లేకస
న్మతినేవేల్పులఁగొల్వలేదెపుడుగానం నాపయిన్గోపసం
యుతులైయుండిరివేళగాచిహరిముఖ్యుల్ గావునం నీపదా
శ్రితునన్నిప్పుడుపేక్షసేయఁదగునా శ్రీ 88

శా॥ నీవేదిక్కనినమ్మినాఁడపరులన్నేవేడనీవాఁడనా
కీవేదైవముతోడునీడమఱినీవేసర్వముంజూడనే
లావేయున్ననుగన్నవాఁడనినునేలాగైననేవీడనీ
సేవాసక్తుఁడనెట్లుబ్రోచెదొననుం శ్రీ 89

మ॥ మునునీకెంతటిపాపియైననుగరంబుల్ మ్రొక్కిప్రార్థించినం
తనెనీవాతనికిన్వరంబులిడిమోదంబొప్పరక్షించినా
వనిభాషింతురుకల్లలో నిజములో యీసుద్దులేనెంతచే
రినినున్వేడిననూరకుందువహహా శ్రీ 90

మ॥ క్షితిలో నేరికిఁజెప్పరానియఘముల్ చింతింపకేఁజేసితిన్
గతియింకేమనివేడఁగావిబుధవర్గంబెంతయున్ సప్రమా
ణతతో నాశ్రుతులొప్పఁజెప్పిరిభవన్నామస్మృతిన్ బోనిదు
ష్కృతమింకెందునులేదటంచుమిగులన్ శ్రీ 91

మ॥ శరణన్నన్ గరుణింపవయ్యతిదిసర్వాసర్వేశనన్నింకసా
దరతన్ బ్రోవకయున్ననీదుపతితోద్ధారక్రియాయాథస
ద్బిరుదాంకస్థితితో సుతారకమహాభిఖ్యార్థమున్ దోమనీ
స్థిరకారుణ్యముతో సుభక్తవరదా శ్రీ 92

మ॥ ఇతరోపాయములెల్లఁగాంచిసుఖమెందేలేకవర్జించిమా
నితపారంబిదిగాగ్రహించినిరతిన్నీపాదపద్మంబులే
గతిగాసెంచిభజించిమించివినతుల్గావించినీచెంతఁజే
రితినీచిత్తమునాదుభాగ్యమటుపై శ్రీ 93

మ॥ పతితానీకముబ్రోతునంచుబిరుదొప్పంబూనియున్నావుస
స్థితిమీఱన్నమ్మనునీవునన్నొకసివాసిన్ బ్రోవకున్నన్ర్వదు
న్నతికిన్ లోపమువచ్చుఁగాననదియూనంబొందకుండంగనం
చితలీలన్ననునేలుకొమ్మకరుణన్ శ్రీ 94

శా॥ చేతోవృత్తి భవత్పదాబ్జయుగముం జింతింపుచున్ నీకథా
జాతంబుల్ వినుచుం ద్వదీయవిలసచ్చారిత్రముల్ వ్రాయుచుం
బ్రీతిన్ నేనిమిషంబుగాఁ గడపఁ బెక్కేండ్లు లీలాగతిన్
శీతాద్రీంద్రసుతామనోహర హరా శ్రీ 95

మ॥ నినుఁ బూజింతు నటన్న సర్వమును ముక్తేశా తావకాయత్తమై
తనరెన్ నిన్ను నుతింతు నన్ననుభవద్భ్యార్యప్రభావంబెటుం
గనుఁగన్ ధ్యానమొనర్తునన్న నిరాకారుండ వల్లాటఁ గూ
మిఁకన్ నమస్కార మొనర్తు నీకొకటనే శ్రీ 96

మ॥ లలిసికుం బ్రియగంధమాల్యవసనాలంకారవృష్టాన్నముల్
వెలయన్ వస్త్రమథదాహాభస్మవిలసద్వేధఃకపాలాభ్రికుం
డలి రాజేంద్రహాలాహలంబు లటఁ జూడన్ నావినేఁ గూర్చంం
జిలసి పూజలతో నర్పనాకలవియే శ్రీ 97

మ॥ చతురాస్యాదులు యుక్తి నేరకకదా సర్వేశ నీ సుప్రస
న్నత గన్నట్టి తెఱంగు పృథక్పృథగనూన స్వేష్టముల్ వేఁడరే
నని మాత్రంబగు యుక్తి, గంటి భవదీయాంఘ్రిద్వయీభక్తి సు
స్థితిగా వేఁడిన సర్వలాభము నుడిన్ శ్రీ 98

మ॥ కుతుకం బొప్పఁగ నాంధ్రదేశమున గోదావరీతీరసంస్థిత
మహారాజమహేంద్రరమ్యపురికిన్ జెల్వొప్పఁగా యోజన
ద్వితయక్షోణి వసించు పల్లెలఫుకిదివ్యస్థలిన్ భక్తవాం
ఛితముల్ గూర్పఁగ భాస్కృతి న్విలసితో శ్రీ 99

మ॥ శివమూర్త్యాకృతరుణాకటాక్షకలితశ్రీమత్పినాదాత్తన
త్కవితావైభవజాతమీశతక మేనర్పించుతావ్రాసితిం
జెప్పులాంసువ్వనివన్ బఠించినసువాసిన్ గోరికల్ గాంచిమిం
చివిముక్తిన్ గనువాండమనీప్సితకృపన్ శ్రీ 100

మ॥ తిక్కీతిస్తుతకూటిము విపిలసద్వంశాభిజాతుండుశో
భితశీలుండు, సోమసుందరవరాభిఖ్యుండ, నీ పేరనీ
శతకంబేరచిము చిప్రాసరముగా సద్భక్తినీకున్ సమ
ర్పితమున్జేసితిదీనిగైకొనుదయన్ శ్రీకొప్పులింగేశ్వరా 101

---

కొప్పులింగేశ్వరశతకము
సంపూర్ణము.

విద్యావినోదర్ ప్రెస్ రామవరం

శ్రీహయగ్రీవాయ నమః

# కొప్పులింగేశ్వరదండకము.

శ్రీమన్మహాఖండగోదావరీ పవిత్రతట ప్రోల్లసద్రాజమా హేంద్రిఃప్రఖ్యాత పూర్వదిఙ్మండల ద్వాదశ క్రోశదూరస్థిత ఝమ్మాలసత్కోటిశిఖీదివ్యతీరోజ్జ్వలత్పల్లవక్షేత్రివాసా। జగద్భావ స నీదివ్య చారిత్రముల్ గూర్చి పూదండగా దండకంబొక్కం డర్పింతు నీకేను గైకొమ్ము మేలిమ్ము శ్రీలిమ్ము వే కొప్పలింగా హ్వయశ్రీమహాదేవదివ్యప్రభావా! విశుద్ధస్వభావా! కృపాపూర్ణభావా! సజాతీయభేదాద్యభావా నిజాధీనజీవా! భవారణ్యదావా! భవద్దివ్యచారిత్రముల్ పూని వర్ణింప నేనెంతవాఁడన్ సహస్రాస్యముల్ కల్గు శేషాహికిం బైన శక్యంబు గాదన్నచో నజ్ఞుఁలైనట్టి మాబోఁటిమూఢాత్ములం జెప్పఁగానేల? దిక్చేల! దృక్ఫాల! ముఖకుంభసంభూత మౌనిప్రకాండుండు కైలాస శైలాంచితోత్తరక్ష్మాభూమి శీతాద్రి రాట్కన్యకాభవ్య కల్యాణ దివ్యోత్సవారంభ వేళం త్వదీయాజ్ఞచే లోకబాధాప నోదార్థమై దక్షిణాశాతటీభూమికిన్ వచ్చి వో నిచ్చటన్మాచప్పటంజేరి మీరచ్చటన్ దత్సుకాలంబు(నం)దుత్సవంబొప్పనెట్లుం

డిరోయంచు నాత్ముక్యమ్మున్ జెంద్రి ఖిన్నమూర్తి దర్శింపనేకా
గ్రిచిత్తంబునన్ బూనిధ్యానింపఁగా మీరుసదృక్షిన్నితో ద్వదివ్య
లాసంబుతో నిందుల్లభత్యాతుమై పరిష్కాంజూచి వేదంగులన్ని
మ్మఁగ్గై వారముల్ చేసితన్మంగళాకారరేఖా విశేషంబుతో నిం
దు నిల్వంగఁగాంతీంచినన్ దత్స్వరూపంబుతో నెమ్మిఁబ్రిత్య
క్షుమై మీరాగస్త్యాశ నామంబుతో నిల్చి యోగీంద్ర సంసేవితై
శాంతభావంబుతో నుండఁగాఁ బెద్దకాలంబతిక్రాన్తమై యే
గినా వెన్కనుద్యత్కలివ్యాప్తివర్తించె నిట్లుండఁగానొక్క కా
లంబున న్నీదు పూజాకరుండైన పూజారియొక్కండు వారాం
గనా నిత్యసాంగత్యశీలుండు నీపూజనార్థంబుగాఁ గూర్చియు
న్నట్టి చొక్కంపు మేల్తావి పూదండలా వేశ్యకై శ్యమ్మునందుం
చి యాకల్కితోఁ గుల్కి పూముల్కి విల్కాని మేల్కొలిగావిం
చి తద్గణ్యలావణ్య పణ్యాంగనాభుక్త శేషంబులై నాంతమూ
ల్యంబులైనట్టి మాల్యంబులం దెచ్చి నీపీఠభాగంబునందుంచి
నీదివ్యసందర్శనార్థంబుగా వచ్చి యున్నట్టి భూమండలస్వామిక
ల్పింపఁగా నాతఁడా పూలదండాత్మహస్తాబ్జ మందుంచి వీక్షింపఁ
గా నందునీలంపురా సొంపుడా లింపుగాదింపుకే శాశిరోజం
బొకండుండి నంజూచి యాతండుదగ్రాగ్రహావ్యగ్రుఁడై స్వా
మినిర్మాల్యమౌ మాల్యమందిప్పుడీ గంధతైలార్ద్రిదంచత్శిరోజం
బ్బుర్గాఁగారణంబేమి? యోభ్రష్టదుష్టార్చకా? యనన్నాతఁడుఁ

డై వాఁడునసర్వాంగముల్ కంపమొందంగ న్ప్రచండ ప్రకాండ
దోర్దండభూమండలాఖండలా సావధానంబుగాఁ జిత్తగింపంద
గున్ భూమిదేవా మదీయాపరాధంబు లేదీ శిరోజోత్తమం బెంత
మాత్రంబు నన్వేఁడుగా దీనుభాంశూజ్జ్వల న్మౌళిదేగాని యం
చుక్క దిటంబొప్పఁగాఁ బల్కినన్, విస్మయం బంది యామాన
వాధీశ్వరుం డిట్టిదృష్టాంతమున్నాకుఁ జూపింతువా చూపలేకున్న
నీకుక్క శిరశ్ఛేదరూపంబుగా శిక్ష సేయింతు, మన్నఁ, "నవే
చూడుఁడీక్ష్మాతలాధీశ" యం చుం బ్రకాశంబుగాఁ బల్కి తానం
తరంగంబులో "నీశమాం రక్షరక్షేతి వాక్ప్రార్థనైకాగ్రనిష్ఠా
పరాయత్తుఁడై యుండఁగా నప్పుడీ వొప్పుగా మెప్పుగాఁ దప్పులే
కుండఁగా ముప్పురాకుండఁగా రప్పలేకుండఁగా గొప్పపోకుం
డఁగాఁ దాల్చి మీభక్తనంతాత్రి దీక్షామహోదార విస్ఫూర్తి
లోకంబునం దేట తెల్లంబుగాఁ జూపియున్నట్టి ప్రత్యక్ష దై
వంబ వో స్వామి నీదివ్యలీలా చరిత్రంబులెన్నెన్ని యోసన్నుతిం
పంగ నెవ్వారి శక్యంబు సర్వామరగ్రామణీ! దీనచిన్తామణీ!
యార్తరక్షామణీ! హృత్తమోద్యోమణీ! సోమనీదాసుఁడంబ్రేమ
నన్నేలి రక్షింపుమీశా! నమస్తే నమస్తే నమః॥

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ॥ ఓంతత్సత్॥

ఇది శ్రీకూచిమంచి సోమసుందరకవికృతులందు

శ్రీకొప్పులింగేశ్వరదండకము.